WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

నవతరం
హైదరాబాద్ | శనివారం, జూన్ 6, 2026 | సంపుటి:13 | సంచిక :12 | పేజీలు:4 | వెల:5





# పైసల బలం రాజకీయ అండ




# చెరువును మింగేస్తున్నారా?

## నారాయణపురం ఊర చెరువు ముంపు భూముల్లో ఇంటి స్థలాల హడావిడి

## చెరువు గర్భంలోకి చొరబాటు.. ప్లాట్ల కోసం మట్టి పూడ్చడాలు

## నాడు పేదల భూములపై పొగాకు బేరన్లు.. నేడు చెరువుపైనే కన్ను

## పైసల బలం.. రాజకీయ అండ.. 'నారాయణపురం'లో భూస్వాముల హడావిడి

## ల్యాండ్ సర్వే యాప్ చూపిస్తున్నా.. 'మాకు తెలీదు' అంటున్న బడా బాబులు

## ఆయకట్టు ఎండిపోతుందేమోనని రైతుల ఆందోళన.. తాత్కాలికంగా పనులు ఆపించిన ఇరిగేషన్‌శాఖ

**తేలాల్సిన అసలు ట్విస్ట్‌లు.. రంగంలోకి దిగనున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**నవతరం ప్రతినిధి, ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం**

అశ్వారావుపేట మండలం, నారాయణపురం చెరువు చుట్టూ నడుస్తున్న ఈ భూముల కథ వింటుంటే "ఊరు మునిగినా పర్వాలేదు గానీ మన లేఅవుట్ మాత్రం తేలాలే" అన్నట్టుగా తయారైందని గ్రామంలో చర్చ నడుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, నారాయణపురం గ్రామంలో సర్వే నంబర్ 24లో ఉన్న ఊర చెరువు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు వందల ఎకరాలకు పచ్చటి పంటలకు నీళ్లు అందించిన ఈ చెరువు, ఇప్పుడు కొందరి కళ్లలో ఇంటి స్థలాల రూపంలో మెరుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇగ ఇంకేముంది.. చెరువు ముంపు ప్రాంతాల్లోకి ట్రాక్టర్లతో మట్టి తోలుకొచ్చి, ప్లాట్లుగా మార్చేసి, దర్జాగా ఫెన్సింగ్ స్తంభాలు పాతి వైర్లు లాగేస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. స్థానికుల చేతుల్లో ఉన్న సాటిలైట్ చిత్రాలు, ల్యాండ్ సర్వే యాప్ మ్యాప్‌లు చూస్తే సర్వే నంబర్లు 19, 20, 21, 22, 23, 24, 25, 291 ప్రాంతాలు చెరువు ఎఫ్‌టీఎల్ (ముంపు) పరిధిలోనే కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. కానీ అక్కడి బడా బాబులు మాత్రం "అదంతా మాకు తెలీదు.. ఇవన్నీ మా పట్టా భూములే" అంటూ ఏకంగా చెరువు గర్భంలోకే జొరబడ్డారనే ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

విచిత్రం ఏంటంటే.. ఎక్కడో దూరం నుంచి మట్టి తీసుకొచ్చి పోయడం కాదు, అదే చెరువులోని మట్టిని తవ్వి, పక్కనే ఉన్న ముంపు భూముల్లో పోస్తూ చెరువునే రోడ్డులా మార్చేస్తున్నారంటూ గ్రామస్తులు చెబుతున్నారు.

గ్రామంలో వినిపిస్తున్న గుసగుసల ప్రకారం ఈ భూస్వామ్య శక్తులకు ఇదేం కొత్త కథ కాదట. గతంలో కూడా తమకున్న పైసల బలం, రాజకీయ అండతో అమాయక పేద, బడుగు బలహీన వర్గాల నోళ్లు కొట్టి వారి భూములను లాక్కుని అక్కడ పొగాకు బేరన్లు వేసుకున్న చరిత్ర ఉందని రైతులు వాపోతున్నారు.

నాడు పేదల నోరు కొట్టిన వాళ్లు.. నేడు ఊరి ఉమ్మడి ఆస్తి అయిన చెరువుపైనే కన్నేస్తే, రేపు తమ ఆయకట్టు భూములు ఎండిపోతాయేమోనని 60, 70 ఎకరాల రైతు కుటుంబాలు గుండెల మీద చేతులు వేసుకుని ఆందోళన చెందుతున్నాయి.

ఈ హడావిడి మొత్తం ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీనివాస్ దృష్టికి వెళ్లడంతో ఆయన రంగంలోకి దిగి "ప్రస్తుతానికి పనులు ఆపండి" అంటూ తాత్కాలికంగా బ్రేకులు వేసినట్లు సమాచారం. రెవెన్యూ అధికారులను పిలిపించి సంయుక్తంగా డీజీపీఎస్ సర్వే నిర్వహించి చెరువు అసలు హద్దులు ఎంతో తేలుస్తామని, లిఖితపూర్వక ఫిర్యాదు అందగానే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

అయితే ఇక్కడ అసలు కథ ఎక్కడుందంటే.. ఈ చెరువు అసలు విస్తీర్ణం ఎంత? ఈ ముంపు ప్రాంతాల్లో లేఅవుట్లు వేయడానికి అనుమతులు ఎవరు ఇచ్చారు? గతంలో పేదల నుంచి తీసుకున్నారని చెబుతున్న పొగాకు బేరన్ల భూముల కథ ఏంటి? అన్న ప్రశ్నలు గ్రామంలో చర్చకు దారితీశాయి.

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రావాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో గట్టిగా సర్వే చేసి నిజానిజాలు తేల్చాల్సిందేనని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలోని సర్వే నంబర్ 24 పరిధిలో ఉన్న ఊర చెరువు ఆక్రమణకు గురవుతోందన్న ఆరోపణలు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల స్పందన మాత్రం అందుబాటులోకి రాలేదు.

స్థానికులు సేకరించిన తెలంగాణ భూ సర్వే దరఖాస్తు పటాలు, ఉపగ్రహ చిత్రాల ప్రకారం సర్వే నంబర్ 24లో ఉన్న గ్రామ చెరువు పూర్తి నీటి నిల్వ మట్టం (ఎఫ్‌టీఎల్) పరిధి స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువు చుట్టుపక్కల ఉన్న సర్వే నంబర్లు 19, 20, 21, 22, 23, 25, 291 ప్రాంతాలు కూడా ఎఫ్‌టీఎల్ సరిహద్దులకు ఆనుకుని ఉన్నట్టే కనిపిస్తున్నాయని, ఈ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా భూ వినియోగ మార్పులు జరిగాయా లేదా అన్న విషయాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

చెరువు సహజ ప్రవాహ మార్గాలు, నీటి వ్యాప్తి ప్రాంతాలు యథాతథంగా ఉన్నాయా? లేక వాటిలో మార్పులు జరిగాయా? అన్న విషయాన్ని రెవెన్యూ, నీటిపారుదల శాఖలు



సంయుక్తంగా సర్వే చేసి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులు చెబుతున్న దాని ప్రకారం, ఒకప్పుడు ఈ చెరువు పూర్తి సామర్థ్యంతో నిండిపోయేదని, నీళ్లు పుష్కలంగా నిల్వ ఉండటంతో ఆయకట్టు కింద ఉన్న పంట పొలాలు బాగా పండేవని అంటున్నారు. ఇప్పుడు చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతే రాబోయే రోజుల్లో సాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

"మా కుటుంబాల జీవనాధారం ఈ చెరువే. చెరువు ఆక్రమణకు గురైతే పంటలు పండించలేని పరిస్థితి వస్తుంది. చెరువులను కాపాడకపోతే రైతుల పరిస్థితి దారుణంగా మారుతుంది" అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో చెరువులు, కుంటలు, కాలువలు వంటి జలవనరుల రక్షణ బాధ్యత ప్రధానంగా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలపైనే ఉంటుంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో శాశ్వత నిర్మాణాలు సాధారణంగా అనుమతించబడవు. చెరువు ముంపు ప్రాంతాలపై నిర్మాణాలు చేపట్టడం పర్యావరణ, జలవనరుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధమయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

చెరువు భూములు, శిఖం భూములు, ముంపు ప్రాంతాల గుర్తింపునకు రెవెన్యూ రికార్డులు, క్షేత్ర కొలత పుస్తకాలు (ఎఫ్ఎంబీ), గ్రామ పటాలు, నీటిపారుదల శాఖ రికార్డులు కీలక ఆధారాలుగా పరిగణించబడతాయి. వివాదాస్పద ప్రాంతాల్లో సంయుక్త సర్వే నిర్వహించి అసలు హద్దులను నిర్ధారించే అధికారం సంబంధిత శాఖలకు ఉంటుంది. అలాగే లిఖితపూర్వక ఫిర్యాదు అందిన వెంటనే పూర్తి స్థాయి విచారణ చేపట్టి చెరువును పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు.

ఇప్పుడు గ్రామంలో సమాధానం కోసం ఎదురుచూస్తున్న ప్రశ్నలు ఇవే...

### సర్వే నంబర్ 24 చెరువు అసలు విస్తీర్ణం ఎంత?

ఎఫ్‌టీఎల్, ముంపు ప్రాంతాల అధికారిక హద్దులు ఎక్కడివరకు ఉన్నాయి?

సర్వే నంబర్లు 19, 20, 21, 22, 23, 25, 291ల్లో ఉన్న భూముల స్వభావం ఏమిటి?

ఆయా భూములపై చెల్లుబాటు అయ్యే పట్టాలు ఉన్నాయా?



### చెరువులో మట్టి తవ్వకం ఎవరి అనుమతితో జరిగింది?

ముంపు ప్రాంతాల్లో కంచెలు, ఇంటి స్థలాల ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా?

అనే ప్రశ్నలకు అధికారిక సర్వే పూర్తయిన తర్వాతే సమాధానాలు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు భావిస్తున్నారు.

### చెరువు పోతే రైతు బతుకే పోతుంది

ఒకప్పుడు నారాయణపురం చెరువు నిండిందంటే గ్రామ రైతుల ముఖాల్లో ఆనందం కనిపించేదని పెద్దలు గుర్తుచేసుకుంటున్నారు. నేడు అదే చెరువు విస్తీర్ణం క్రమంగా కుంచించుకుపోతుందనే ఆరోపణలు రైతులను కలవరపెడుతున్నాయి.

చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కావు. భూగర్భ జలాల పునరుద్ధరణకు, వ్యవసాయానికి, పర్యావరణ సమతుల్యతకు అవే మూలాధారాలు. చెరువులపై ఆక్రమణలు జరిగితే నష్టపోయేది చివరకు రైతు మాత్రమే కాదు, మొత్తం గ్రామ సమాజమేనని స్థానికులు చెబుతున్నారు.

ఎఫ్‌టీఎల్‌పై అనుమానాలు... అత్యాధునిక భూస్థాన నిర్ధారణ సర్వేకు డిమాండ్

నారాయణపురం గ్రామ సర్వే నంబర్ 24 చెరువుకు సంబంధించిన ఎఫ్‌టీఎల్ పరిధిపై గ్రామంలో చర్చ కొనసాగుతోంది. తెలంగాణ భూ సర్వే దరఖాస్తులో కనిపిస్తున్న పటాల ప్రకారం చెరువు సరిహద్దులు, నీటి వ్యాప్తి ప్రాంతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. చెరువు పరిధికి ఆనుకుని ఉన్న భూములపై అధికార యంత్రాంగం అత్యాధునిక భూస్థాన నిర్ధారణ సర్వే నిర్వహించి వాస్తవాలు ప్రజల ముందుంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు భూముల రక్షణతో పాటు భవిష్యత్ తరాలకు జలవనరులు పరిరక్షించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు

గమనిక: పై కథనంలో పేర్కొన్న అంశాలు స్థానికుల ఆరోపణలు, ప్రజలు అందించిన సమాచారం, రైతుల అభిప్రాయాలు మరియు సంబంధిత అధికారుల ప్రాథమిక స్పందన ఆధారంగా ప్రచురించబడుతున్నాయి. తుది నిజానిజాలు అధికారిక సర్వే, విచారణ అనంతరం తేలాల్సి ఉంది.

## బ్రాండెడ్ మద్యం మాయం...

# అంతా బెల్టు షాపుల ఇష్టారాజ్యం






**మద్యం దందాపై యాక్షన్ తీసుకునేది ఎప్పుడు?**

**అశ్వారావుపేట ప్రాంతంలో అక్రమ మద్యం అమ్మకాలు, ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు మందు నమ్ముతున్నారనే పంచాయితీ ఇప్పుడు జనాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినా, వీడియో ఆధారాలు చూపెట్టినా.. ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంపై జనాలు మండిపడుతున్నారు. బెల్టు షాపులను బంద్ చేయించాలని, ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువకు అమ్మకుండా చూడాలని, దొంగచాటు రవాణాపై గట్టి నిఘా పెట్టాలని స్థానిక జనాలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, ఊర్లల్ల శాంతిభద్రతల దృష్ట్యా అధికారులు గట్టిగా తనిఖీలు చేసి అసలు నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు**




**అక్రమ మద్యం అమ్మకాల మీద జనాల్లో గట్టి పంచాయితీ**

**ఊరూరా బెల్టు షాపులు ఎక్కువైపోతుంటే ప్రజల్లో పెరిగిన ఆందోళన**

**దొంగచాటు రవాణా, రేట్లు పెంచి అమ్ముతున్న వీడియోలు బయటకొచ్చినయా?**

**నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్న ఎక్సైజ్, పోలీస్ శాఖలు**

**రాత్రీ పగలనే తేడా లేకుండా 24 గంటలు యధేచ్ఛగా సాగుతున్న అమ్మకాలు**

**రహస్య స్థావరాల నుంచి అడవి దారుల పొంటి బెల్టు షాపులకు చేరుతున్న పెద్ద బ్రాండ్ల మందు?**

**వైన్ షాపుల్లా మంచి బ్రాండ్లు మాయం.. బెల్టు షాపుల్లా ఎక్కువ పైసలతో సిండికేట్ దోపిడీ?**

**తాగుడుకు బానిసలై ఆగమైతున్న కూలీలు, పోరగాళ్లు**

**పెద్ద సార్లు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల గట్టి డిమాండ్**

**నవతరం ప్రతినిధి, ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గంలో అక్రమ మద్యం అమ్మకాలు అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్నాయనే ముచ్చట స్థానికంగా పెద్ద దుమారమే రేపుతోంది. ఎక్సైజ్ మరియు నిషేధ శాఖతో పాటు, స్థానిక పోలీస్ శాఖ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న పలు ఊర్లల్ల, సందులల్ల బెల్టు షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మందును అదుపులో పెట్టే విషయంలో సంబంధిత శాఖలు ఇంకా చురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందని జనాలు గట్టిగా పేర్కొంటున్నారు.



### రహస్య స్థావరాలు.. గుట్టుచప్పుడు కాకుండా బండ్లల్ల సరఫరా

ఈ మద్యం దందా వెనుక కొంతమంది వ్యక్తుల నెట్‌వర్క్ పకడ్బందీగా పనిచేస్తోందని స్థానికులు చెబుతున్నారు. పర్మిషన్ ఉన్న వైన్ షాపుల నుంచి వచ్చే పెద్ద పెద్ద బ్రాండ్ల మద్యం సీసాలను నేరుగా బెల్టు షాపులకు తీసుకెళ్లకుండా, ముందస్తుగా కొన్ని రహస్య ప్రాంతాల్లో ఉన్న నిల్వ కేంద్రాలకు (గోదాములకు) తరలిస్తున్నారనే సమాచారం స్థానికంగా వినబడుతోంది. ఆ తర్వాత ప్రత్యేక వాహనాల ద్వారా, అడవి దారుల పొంటి, ఎవరూ లేని నిర్మానుష్య మార్గాల గుండా గ్రామాల్లోని బెల్టు షాపులకు చేరవేస్తున్నారని చెబుతున్నారు. ఈ దొంగచాటు రవాణా ద్వారా కొంతమంది భారీగా పైసలు సంపాదిస్తూ, సామాన్య జనాల ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దెబ్బతీస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదే సమయంలో అక్రమ మద్యం రవాణా జరుగుతున్నట్లు కనబడుతున్న కొన్ని వీడియోలు కూడా బయటకొచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వీడియోలపై సమగ్ర విచారణ జరిపి అసలు వాస్తవాలను నిర్ధారించాలని జనాలు కోరుతున్నారు.

### ప్రజల సొమ్ముతో జీతాలు.. క్షేత్రస్థాయిలో చర్యలు ఎక్కడ?

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టే విషయంలో సంబంధిత శాఖల పనితీరుపై ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా జనాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సామాన్య ప్రజలు కట్టే పన్నుల రూపంలో ఉన్న ప్రజా సొమ్ము నుంచే అధికారులకు జీతభత్యాలు అందుతున్నాయని గుర్తు చేస్తున్న స్థానికులు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు. బెల్టు షాపుల దందాపై బాధితులు, ప్రజాసంఘాల నాయకులు ఎన్నోసార్లు ఫోన్లు చేసినా, ఫిర్యాదులు అందించినా తగిన స్పందన రావడం లేదని వాపోతున్నారు.

"జనాల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారు?" అంటూ గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

### ఇరవై నాలుగు గంటలూ మద్యం విక్రయాలు?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందును కేవలం పర్మిషన్ ఉన్న షాపుల్లోనే, అది కూడా పెట్టిన టైం ప్రకారం మాత్రమే అమ్మాల్సి ఉంటుంది. కానీ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో పరిస్థితి దీనికి పూర్తిగా ఉల్టాగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా టౌన్ సెంటర్లలోనే పెద్ద సంఖ్యలో బెల్టు షాపులు నడుస్తూ రూల్స్‌ను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇరవై... నాలుగు గంటలూ ఎక్కడ పడితే అక్కడ మందు అందుబాటులో ఉంటోందని అంటున్నారు.

### బ్రాండెడ్ మద్యం మాయం.. బెల్టు షాపులకే ప్రాధాన్యం

స్థానిక జనాలు ఎక్కువగా ఇష్టపడే మెన్షన్ హౌస్, ఓల్డ్ అడ్మిరల్, రాయల్ స్టాగ్, నాక్ అవుట్, కింగ్ ఫిషర్ లాంటి ప్రముఖ బ్రాండ్లు మామూలు పర్మిషన్ ఉన్న వైన్ షాపులకు వెళ్తే సామాన్యులకు దొరకని పరిస్థితి ఏర్పడిందని కష్టమర్లు చెబుతున్నారు. ఈ పెద్ద బ్రాండ్లను భారీ మొత్తంలో దాచిపెట్టి, వాటిని నేరుగా బెల్టు షాపులకు తరలిస్తున్నారనే ప్రచారం స్థానికంగా నడుస్తోంది. అక్కడ ఒక్కో సీసాపై గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే అదనంగా భారీ మొత్తంలో వసూలు చేస్తూ సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నారని చెబుతున్నారు. అదనపు లాభాల కోసం కొంతమంది సిండికేట్‌గా మారి ఈ దందా చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కొన్ని బెల్టు షాపుల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు మద్యం అమ్ముతున్నట్లు కనిపిస్తున్న వీడియోలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి నిజానిజాలను తేల్చాలని జనాలు కోరుతున్నారు.

### నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్, పోలీసు శాఖలు

అటు ఎక్సైజ్ శాఖతో పాటు, ఇటు శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీస్ శాఖ కూడా ఈ వ్యవహారంలో ఇంకా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అక్రమ మద్యం అమ్మకాలపై అనుకున్న స్థాయిలో చర్యలు కనిపించడం లేదని చెబుతున్నారు. జనాల ఫిర్యాదులపై అధికారులు స్పందించే తీరు ఇంకా మెరుగవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

### పక్కదారి పడుతున్న యువత.. ప్రజా సంఘాల ఆందోళన

గ్రామగ్రామాన, వీధివీధినా మందు ఇంత ఈజీగా దొరుకుతుండటంతో స్థానిక పోరగాళ్లు, కూలీలు తాగుడుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కష్టపడి సంపాదించిన పైసల్లో ఎక్కువ భాగం మద్యం కోసమే ఖర్చవుతుండటంతో పేద కుటుంబాలు తిండిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొంటున్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై, అక్రమ మద్యం అమ్మకాలపై స్థానిక ప్రజా సంఘాలు తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కుతున్నాయి.

### ఉన్నతాధికారులు స్పందించాలన్న డిమాండ్

ఇప్పటికైనా పెద్ద సార్లు స్పందించి, అశ్వారావుపేట నియోజకవర్గంలో అక్రమ మద్యం నిల్వ కేంద్రాలు, అనుమానాస్పద రవాణా వ్యవస్థలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బెల్టు షాపుల నడిపింపును బంద్ చేయించాలని జనాలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, డ్యూటీల నిర్వహణలో నిర్లక్ష్యం చూపించిన వారిపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అలాగే అక్రమ మద్యం రవాణా, బెల్టు షాపులకు సప్లై చేయడం, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మడానికి సంబంధించినవిగా చెబుతున్న వీడియోలను కూడా అధికారులు పరిశీలించి, వాటిపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను జనాలకు వెల్లడించాలని స్థానికులు, ప్రజాసంఘాలు గట్టిగా కోరుతున్నాయి.





# ఎవరూ చెప్పని సూపర్‌మార్కెట్ సీక్రెట్... ఈ ఒక్క మిస్టేక్ చేస్తే మీ బిల్ వేలల్లో పెరుగుతుంది



సూపర్‌మార్కెట్‌లో చిన్నచిన్న విషయాలు కూడా మన ఖర్చును ఎలా మార్చేస్తాయో చాలా మందికి తెలియదు. బయటకి కనిపించని ఈ టెక్నిక్స్ మీ బిల్లును పెంచేస్తాయి. అసలు సూపర్ మార్కెట్ నిర్వాహకులు మీ సైకాలజీతో ఎలా ఆడుకుంటారు? మీరు ఎక్కువ వస్తువులు కొనేలా ఎలాంటి ట్రిక్స్ ఉంటాయో తెలుసుకోండి. రవి అనే మధ్యతరగతి ఉద్యోగి ప్రతి నెల ఒకసారి కుటుంబానికి కావాల్సిన గ్రాసరీ కొనడానికి సూపర్‌మార్కెట్‌కు వెళ్తాడు. ఈసారి కూడా అతను 3000 రూపాయల బడ్జెట్‌తో దగ్గర్లోని సూపర్ మార్కెట్‌లో అడుగుపెట్టాడు. చేతిలో లిస్ట్ ఉంది, ప్లాన్ కూడా స్పష్టంగా ఉంది. కానీ పెద్ద ట్రాలీ తీసుకున్న తర్వాత పరిస్థితి మారిపోయింది. ట్రాలీ ఖాళీగా కనిపించడంతో "ఇంకా ఏదో మిస్ అయ్యింది" అనే భావన వచ్చి చిన్న చిన్న వస్తువులు ఒక్కొక్కటిగా చేరిపోయాయి. బిల్ కౌంటర్ వద్ద చూసేసరికి మొత్తం ఖర్చు అతను ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా మారిపోయింది. 3000 రూపాయల బడ్జెట్‌తో వెళ్తే బిల్లు రూ.6000 అయింది. ఇలాంటి పరిస్థితి రవి ఒక్కడికే కాదు. మీకూ చాలాసార్లు జరిగే ఉంటుంది. సూపర్‌మార్కెట్ బిల్లు ఎక్కువగా మనం ఏం కొనుగోలు చేస్తున్నామో, వాటి ధరల మీదే ఆధారపడుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ రిటైల్ సైకాలజీ పరిశోధనలు చెబుతున్న విషయం వేరే ఉంది. స్టోర్‌లో ఉండే చిన్న చిన్న వాతావరణ సంకేతాలు కూడా ఖర్చును బలంగా ప్రభావితం చేస్తాయి. అందులో చాలా మంది గమనించని విషయం షాపింగ్ కార్ట్. ఏ సూపర్‌మార్కెట్ అయినా సరే, మీరు తోసుకుని వెళ్లే ట్రాలీ మీ ఖర్చును నెమ్మదిగా పెంచే అవకాశం ఉంది. దీని వెనుక పెద్ద సైకాలజీనే ఉంది. సూపర్‌మార్కెట్‌లోకి వెళ్లినప్పుడు మీరు ఖర్చును కచ్చితంగా లెక్కించరు. "ట్రాలీ ఎంత నిండింది", "ఇంకా ఎంత తీసుకున్నాం" అన్న లాంటి వేగమైన అంచనాల మీదే మెదడు ఆధారపడుతుంది. పెద్ద ట్రాలీలో కొద్దిపాటి సరుకులు పెట్టినా అది చాలా తక్కువగా కనిపిస్తుంది. ఖాళీ స్థలం ఎక్కువగా ఉండటం వల్ల మీరు ఇంకా తక్కువ కొనుగోలు చేశామని అనిపిస్తుంది. నిజానికి ఖర్చు ఇప్పటికే ఎక్కువ అయినా కూడా "ఇంకా కొనాలి" అనే భావన నెమ్మదిగా పెరుగుతుంది. చుట్టూ చాలా ఆఫర్స్ కనిపిస్తుంటాయి. దీంతో ముందుగా ప్లాన్ చేయని స్నాక్స్, డ్రింక్స్, అవసరం లేదనుకున్న వస్తువులు కూడా కార్ట్‌లో చేరిపోతాయి. పెద్ద షాపింగ్ ట్రాలీలో ఖాళీ స్థలం ఎక్కువగా కనిపిస్తుంది. 10 లేదా 15 వస్తువులు ఉన్నా అది పూర్తిగా నిండినట్టు అనిపించదు. అదే వస్తువులు చిన్న బాస్కెట్‌లో పెట్టి చూస్తే అది పూర్తిగా నిండినట్టు కనిపిస్తుంది. ఖాళీ స్థలం ఉండటం వల్ల "ఇంకా తీసుకోవచ్చు" అనే సంకేతం మెదడుకు వెళ్తుంది. అందుకే ట్రాలీ ఖాళీగా కనిపించినప్పుడు ఇంకా కొనడానికి మనసు ఒప్పుకుంటుంది. రిటైల్ స్టడీలు చెబుతున్న విషయం ఏమిటంటే పెద్ద ట్రాలీలు ఉన్నప్పుడు కొనుగోలు పరిమాణం పెరుగుతుంది. ఖర్చు కూడా పెరుగుతుంది. ఇది షాపింగ్ ఉద్దేశం లేకపోయినా జరుగుతుంది. సూపర్‌మార్కెట్ వాతావరణం, షెల్ఫ్‌ల అమరిక, ప్రోడక్ట్ ప్లేస్‌మెంట్ ఇవన్నీ కలిసి కొనుగోలు నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. భారతదేశంలో ఈ ప్రభావం ఇంకా ఎక్కువ. ఎందుకంటే కుటుంబాల కోసం పెద్ద మొత్తంలో షాపింగ్ చేస్తారు, అలాగే స్టోర్‌లో తిరుగుతూ ఎక్కువ వస్తువులు చూసే అవకాశం ఉంటుంది. భారతదేశంలోని కస్టమర్లలు ఈ అలవాటు చాలామందికి ఉంది. చాలా మంది లిస్ట్‌తో వెళ్తారు కానీ ఆఫర్లు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, మంచి డిస్ప్లేలు చూసి అదనపు వస్తువులు తీసుకుంటారు. "బై 1 గెట్ 1" ఆఫర్లు, బిలింగ్ దగ్గర ఉంచిన చిన్న వస్తువులు ఇవన్నీ చిన్న చిన్న అదనపు కొనుగోళ్లను ప్రోత్సహిస్తాయి. ఇవి కలిపి మొత్తం బిల్లును పెంచేస్తాయి. మన మెదడు ఒక ముఖ్యమైన నియమాన్ని అనుసరిస్తుంది. కార్ట్ పెద్దగా ఉంటే దాన్ని నింపడం సహజమే అని భావిస్తుంది. దీనిని యూనిట్ బైయాస్, విజువల్ నార్మలైజేషన్ అంటారు. పెద్ద ప్లేట్ లో ఎక్కువ ఆహారం తీసుకున్నట్టు, పెద్ద ట్రాలీలో ఎక్కువ సరుకులు కొనడం సహజంగా అనిపిస్తుంది. అసలు ఎంత ఖర్చు అవుతోంది అన్నది కాకుండా ఎంత ఖాళీ ఉంది అన్నదే నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుంది.

# లోన్స్ తీసుకున్న వారికి భారీ గుడ్ న్యూస్..



వరుసగా మూడోసారి కూడా కీలక రెపో రేటును 5.25% వద్ద యథాతథంగా ఉంచాలన్న ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయం, రుణగ్రహీతలు లేదా డిపాజిటర్లకు స్థిరత్వాన్ని చేకూరుస్తుంది, ఎందుకంటే వారి ఈఎంఐలు మారవు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్య విధాన కమిటీ (పీూజ) వరుసగా మూడోసారి కీలక రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. దీంతో రుణగ్రహీతలు, డిపాజిటర్లకు స్థిరత్వం లభించింది. ముఖ్యంగా రుణాలు తీసుకున్న వారి ఈఎంఐలలో ఎలాంటి మార్పు ఉండదు. జూన్ 5, శుక్రవారం జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 2025 నుంచి ఇప్పటివరకు కేంద్ర బ్యాంక్ రెపో రేటును మొత్తం 125 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి తీసుకువచ్చింది. చివరిసారిగా డిసెంబర్ 2025లో రేటు కోత విధించగా, ఆ తర్వాత జరిగిన వరుస మూడు ద్రవ్య విధాన సమీక్షల్లో రెపో రేటును మార్పు లేకుండా కొనసాగిస్తోంది. మొదటి రోజే రూ. 100 కోట్ల క్లబ్ లోకి పెద్ది.. థియేటర్లలో ఊర మాస్ ఊచకోత 13 సినిమాల నుంచి తీసేశారు, ఇండస్ట్రీ అన్ లక్కీ హీరోయిన్.. కట్ చేస్తే, రూ.100 కోట్లతో సంచలనం 6 రాశుల వారికి 100 రోజుల పాటు పండగే.. సెప్టెంబర్ 15 వరకు తిరుగులేని రాజయోగాలు, ధన లాభాలు! ఇప్పటికే రుణాలు తీసుకున్న వారి నెలవారీ ఈఎంఐలు యథాతథంగా ఉంటాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ప్రస్తుతం అమలులో ఉన్న వడ్డీ రేట్లను కొనసాగించే అవకాశం ఉంది. అయితే బ్యాంకులు తమ వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్జిన్లను సవరించుకునే అవకాశం ఉంటుంది. రెపో రేటుకు అనుసంధానమైన గృహ రుణాలు తీసుకున్నవారు ఇప్పటికే ఫిబ్రవరి 2025 నుంచి అమలైన 125 బేసిస్ పాయింట్ల రేటు తగ్గింపు ప్రయోజనాన్ని పొందుతున్నారు. రూ.50 లక్షల గృహ రుణం (20 సంవత్సరాల కాలపరిమితి)పై నెలకు సుమారు రూ.3,050 వరకు ఈఎంఐ తగ్గుదల లభించగా, మొత్తం వడ్డీ భారం దాదాపు రూ.7.34 లక్షలు తగ్గింది. రూ.75 లక్షల రుణంపై నెలవారీ ఆదా సుమారు రూ.5,800 వరకు ఉండగా, మొత్తం వడ్డీ ఆదా రూ.13.94 లక్షల వరకు ఉంటుంది. రెపో రేటు 5.25 శాతం వద్ద కొనసాగితే వచ్చే ఆరు నెలల్లో గృహ రుణ వడ్డీ రేట్లు మారే అవకాశం ఉందని మీరు భావిస్తున్నారా? జకొంత మార్పు ఉండొచ్చు రెపో రేటును యథాతథంగా ఉంచడం వల్ల ఈ ప్రయోజనాలు కొనసాగుతాయి. అయితే ఇంకా ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణాల్లో ఉన్నవారు ఈ ప్రయోజనాలను స్వయంచాలకంగా పొందలేరు. అందువల్ల వీలైనంత త్వరగా రెపో-లింక్డ్ రుణాలకు మారడం ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే 50 బేసిస్ పాయింట్లు లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్న రుణగ్రహీతలు రీఫైనాన్సింగ్ అవకాశాలను పరిశీలించాలని సూచిస్తున్నారు.

# అఫ్ఘానిస్తాన్‌తో ఏకైక టెస్ట్.. ప్లేయర్‌కు ఛాన్స్.. టీమిండియా తుది జట్టు ఇదే!



ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగబోయే జట్టు కలయికపై ఆయన కొన్ని కీలక సంకేతాలు ఇచ్చారు. ఆ సూచనల ఆధారంగా అఫ్గానిస్తాన్‌తో తలపడే భారత్ అంచనా తుది జట్టు ఇలా ఉండే అవకాశం ఉంది. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ ఏడాది (2026) తమ మొదటి టెస్ట్ మ్యాచ్ పోరాటాన్ని శనివారం (జూన్ 6) నుండి ప్రారంభించనుంది. అఫ్గానిస్తాన్‌తో జరగనున్న ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు న్యూచండీగఢ్ (ముల్లన్‌పూర్) లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ ఏడాది (2026) తమ మొదటి టెస్ట్ మ్యాచ్ పోరాటాన్ని శనివారం (జూన్ 6) నుండి ప్రారంభించనుంది. అఫ్గానిస్తాన్‌తో జరగనున్న ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు న్యూచండీగఢ్ (ముల్లన్‌పూర్) లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. న్యూచండీగఢ్‌లో జరుగుతున్న ఈ చారిత్రాత్మక మొదటి టెస్ట్ మ్యాచ్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మీడియాతో మాట్లాడారు. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగబోయే జట్టు కలయికపై ఆయన కొన్ని కీలక సంకేతాలు ఇచ్చారు. ఆ సూచనల ఆధారంగా అఫ్గానిస్తాన్‌తో తలపడే భారత్ అంచనా తుది జట్టు ఇలా ఉండే అవకాశం ఉంది. విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లీ, కర్ణాటక విజయ్ హజారే జట్టు కెఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్ కెప్టెన్సీ, బిసిసిఐ దేశీయ క్రికెట్ నిబంధనలు, ఢిల్లీ తరపున విరాట్ కోహ్లీ పునరాగమనం ప్రస్తుతం టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారతదేశం తరపున అత్యుత్తమ స్థానంలో ఉన్న ఈ యువ ఓపెనర్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ఖాయమైంది. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌కు అతడిని టీమిండియా వైస్ కెప్టెన్‌గా కూడా మేనేజ్‌మెంట్ నియమించింది. ఎడమచేతి వాటం బ్యాటర్ సాయి సుదర్శన్ నంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని కోచ్ గంభీర్ హింట్ ఇచ్చారు. ఐపీఎల్ 2026లో 722 పరుగులతో సూపర్ ఫామ్‌లో ఉన్న సుదర్శన్, అదే జోరును టెస్టుల్లోనూ కొనసాగించాలని పట్టుదలగా ఉన్నాడు.

# నీ ఆటకో దండం.. స్టార్ ప్లేయర్‌కు బీసీసీఐ షాక్..

టి20 జట్టులో భారీ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది ముగిసిన టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ టైటిల్ నెగ్గింది. ఐపీఎల్ ఆదాయ పన్ను నియమాలు, విరాట్ కోహ్లీ ఐపీఎల్ సంపాదన పన్ను వివరాలు, వైభవ్ సూర్యవంశీ, ఐపీఎల్ ఆటగాళ్లకు పన్ను ఎలా పడుతుంది, క్రికెటర్ల ఆదాయ పన్ను లెక్కింపు, ఐపీఎల్ ప్రైజ్ మనీ పన్ను ఇక అంతర్జాతీయ మ్యాచ్‌లు మొదలు కానున్నాయి. భారత్ జూన్ 6 నుంచి అఫ్గానిస్తాన్‌తో ఏకైక టెస్టు మ్యాచ్‌ను ఆడనుంది. అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో టి20 సిరీస్ ఆడనుంది. ఆ వెంటనే ఆసియా గేమ్స్‌లో ఆడనుంది. జూన్ 6న ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే టి20 సిరీస్‌లకు ఆ తర్వాత జరిగే ఆసియా గేమ్స్ కోసం భారత జట్టును సెలెక్టర్లు ప్రకటించనున్నారు. టి20 జట్టులో భారీ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది ముగిసిన టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ టైటిల్ నెగ్గింది. అయ్యర్ ఫిట్‌నెస్ అప్‌డేట్, రుతురాజ్ గైక్వాడ్ ఎంపిక, భారత్ వర్సెస్ న్యూజిలాండ్ వన్డే సిరీస్, టీమ్ ఇండియా వైస్ కెప్టెన్ మార్పు, 2027 వన్డే వరల్డ్ కప్ టీమ్ ఇండియా ప్రణాళికలు ఈ సెలెక్షన్‌లో కెప్టెన్సీ మార్పు కూడా ఉండనున్నట్లు తెలుస్తుంది. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పిస్తారంటూ వార్తలు వస్తున్నాయి. అతడిని కెప్టెన్‌గా మాత్రమే తప్పిస్తారా?




# డీజిల్‌పై కేంద్రం సంచలన నిర్ణయం... మార్కెట్లోకి కొత్త ఫ్యూయెల్



భారత రవాణా రంగంలో త్వరలో మరో కీలక మార్పు రానుంది. దేశ ఇంధన భద్రతను పెంచడం, కాలుష్యాన్ని తగ్గించడం లక్ష్యంగా డీజిల్‌లో ఐసోబ్యుటనాల్ కలపడం తప్పనిసరి చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. డీజిల్ ఐసోబ్యూటనాల్ మిశ్రమ విధానం, కొత్త డీజిల్, ఎంఓఆర్టిహెచ్ రవాణా విధానం 2026, ఇంధన మిశ్రమం, హైడ్రోజన్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్ బ్యాటరీ స్వాపింగ్ వ్యవస్థ, మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ సిస్టమ్, హైవే ఆధునీకరణ వార్తలు డీజిల్ ఐసోబ్యూటనాల్ మిశ్రమ విధానం, కొత్త డీజిల్, ఎంఓఆర్టిహెచ్ రవాణా విధానం 2026, ఇంధన మిశ్రమం, హైడ్రోజన్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్ బ్యాటరీ స్వాపింగ్ వ్యవస్థ, మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ సిస్టమ్, హైవే ఆధునీకరణ వార్తలు ఉమాశంకర్ మాట్లాడుతూ, డీజిల్‌లో మిశ్రమ ఇంధన వినియోగాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిశీలిస్తోందన్నారు. భారత్ పెట్రోలియం ఇప్పటికే డీజిల్‌లో ఐసోబ్యుటనాల్ కలపడంపై వ్యూహాత్మక పరిశోధనలు నిర్వహిస్తోందని, వాటి ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయని తెలిపారు. "ఈ ఏడాది చివరి భాగంలో ఎప్పుడైనా ఈ మిశ్రమ ఇంధన విధానం అమల్లోకి వచ్చే అవకాశం చాలా ఎక్కువ" అని ఆయన అన్నారు. డీజిల్ వినియోగం పెట్రోల్‌తో పోలిస్తే దాదాపు రెండింతలు ఉంటుందని ఉమాశంకర్ తెలిపారు. అందువల్ల డీజిల్‌లో ఐసోబ్యుటనాల్ కలపడం వల్ల దేశ ఇంధన భద్రతపై పెట్రోల్ మిశ్రమం కంటే మరింత పెద్ద ప్రభావం ఉంటుందని చెప్పారు. డీజిల్ ఐసోబ్యూటనాల్ మిశ్రమ విధానం, కొత్త డీజిల్, ఎంఓఆర్టిహెచ్ రవాణా విధానం 2026, ఇంధన మిశ్రమం, హైడ్రోజన్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్ బ్యాటరీ స్వాపింగ్ వ్యవస్థ, మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ సిస్టమ్, హైవే ఆధునీకరణ వార్తలు రవాణా మంత్రిత్వ శాఖ త్వరలో ట్రక్-ట్రైలర్‌కు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ తీసుకురావాలని పరిశీలిస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. దీని అవసరాన్ని వివరిస్తూ, ఎలక్ట్రిక్ భారీ వాణిజ్య వాహనాల కోసం బ్యాటరీ స్వాపింగ్, బ్యాటరీ ఛార్జింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉన్న అనేక ఆందోళనలకు ఇది పరిష్కారం చూపగలదని చెప్పారు. "బ్యాటరీ స్వాపింగ్ వ్యవస్థను అమలు చేయాలంటే దేశవ్యాప్తంగా అనేక స్వాపింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. బ్యాటరీ ఛార్జింగ్‌ను పరిశీలిస్తే, పూర్తి ఛార్జ్ కావడానికి గణనీయమైన సమయం పడుతుంది. ఆ సమయంలో ట్రక్ ఖాళీగా నిలిచి ఉండాలా అనే ప్రశ్న వస్తుంది. అందుకే మేము ట్రాక్టర్-ట్రైలర్ ఇంటర్‌చేంజబిలిటీ విధానాన్ని పరిశీలిస్తున్నాం" అని ఆయన వివరించారు. ఇటీవల ఢిల్లీలో, ఢిల్లీ-ఫరీదాబాద్ మార్గంలో, అలాగే ఢిల్లీ-నోయిడా మార్గంలో ప్రజా రవాణా కోసం హైడ్రోజన్ బస్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. "ఈ పథకం కింద హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ స్టేషన్ ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఒకసారి ఇంధనం నింపితే బస్సు సుమారు 450 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఉదాహరణకు ఢిల్లీ-ముంబయి కారిడార్‌ను తీసుకుంటే, కొత్త ఎక్స్‌ప్రెస్‌వేపై మూడు రీఫ్యూయలింగ్ స్టేషన్లు ఉంటే సరిపోతుంది" అని ఆయన చెప్పారు. అదనంగా, వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేకుండా చేసే మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్ఎఫ్ఎఫ్) వ్యవస్థను వచ్చే ఏడాదిలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని కూడా ఉమాశంకర్ తెలిపారు. ఈ బ్యారియర్ లేని టోలింగ్ వ్యవస్థ ఇప్పటికే రెండు టోల్ ప్లాజాల్లో అమల్లో ఉందని, చాలా విజయవంతంగా పనిచేస్తోందని చెప్పారు. "మూడో టోల్ ప్లాజా కూడా వచ్చే 8 నుంచి 10 రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నాలుగు లేన్లు లేదా అంతకంటే పెద్ద టోల్ ప్లాజాలకు ఈ వ్యవస్థను వచ్చే ఏడాదిలో విస్తరించాలని మా ప్రణాళిక" అని ఆయన పేర్కొన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అధునాతన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కూడా అమలు చేయనుంది. "ఢిల్లీ ఎన్‌సీఆర్ కోసం వచ్చిన తొలి ప్రతిపాదనకు ఇప్పటికే ఆమోదం లభించింది. టెండర్ల ప్రక్రియ, ప్రాజెక్టు అమలు చాలా త్వరలో ప్రారంభమవుతుంది" అని ఆయన తెలిపారు. రోడ్లు, జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాల సగటు వేగాన్ని పెంచేందుకు ఎంఓఆర్టిహెచ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, యాక్సెస్-కంట్రోల్డ్ హైవేలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. దీనివల్ల నెమ్మదిగా వెళ్లే వాహనాలు, వేగంగా వెళ్లే వాహనాలను వేర్వేరుగా నిర్వహించడం సులభమవుతుంది. ఈ చర్యలన్నీ చూస్తే, భారత రవాణా రంగం మరింత ఆధునికంగా, పర్యావరణానికి అనుకూలంగా మారే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ప్రత్యామ్నాయ ఇంధనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ టెక్నాలజీ, స్మార్ట్ రహదారి వ్యవస్థలు కలిసి దేశ భవిష్యత్ రవాణా రూపాన్ని మార్చే అవకాశం కనిపిస్తోంది.

# లకిలో చికెన్‌కు ఎన్ని ఉల్లిపాయలు వేయాలి?.. కూర టేస్టీగా కావాలంటే, ఈ టిప్ ఫాలో అవ్వండి!



ఇంట్లో చికెన్ వండినప్పుడు ఒక్కోసారి టేస్టీగా అయితే, కొన్నిసార్లు అస్సలు టేస్ట్‌లు ఉండదు. ఉల్లిపాయలు, మసాలాలు వేసినా టేస్ట్ మాత్రం రాదు. దీనికి కారణం ఉల్లిపాయల పరిమాణం సరిగా లేకపోవడమే. చికెన్ అంటే చాలు చాలా మందికి నోట్లో నీళ్లురుతాయి. ఒకప్పుడు ఆదివారం మాత్రమే చికెన్‌ను ఇప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు తినేస్తున్నారు. అయినా కూడా చికెన్ అంటే చాలామందికి ఫేవరేట్. అయితే ఇంట్లో చికెన్ వండినప్పుడు ఒక్కోసారి టేస్టీగా అయితే, కొన్నిసార్లు అస్సలు టేస్ట్‌లు ఉండదు. ఉల్లిపాయలు, మసాలాలు వేసినా టేస్ట్ మాత్రం రాదు. దీనికి కారణం ఉల్లిపాయల పరిమాణం సరిగా లేకపోవడమే. చికెన్ అంటే చాలు చాలా మందికి నోట్లో నీళ్లురుతాయి. ఒకప్పుడు ఆదివారం మాత్రమే చికెన్‌ను ఇప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు తినేస్తున్నారు. అయినా కూడా చికెన్ అంటే చాలామందికి ఫేవరేట్. అయితే ఇంట్లో చికెన్ వండినప్పుడు ఒక్కోసారి టేస్టీగా అయితే, కొన్నిసార్లు అస్సలు టేస్ట్‌లు ఉండదు. ఉల్లిపాయలు, మసాలాలు వేసినా టేస్ట్ మాత్రం రాదు. దీనికి కారణం ఉల్లిపాయల పరిమాణం సరిగా లేకపోవడమే. చికెన్ కూరలో ఉల్లిపాయలు చాలా మంచి ఆరోమాతో పాటు గ్రేవీకి చిక్కదనాన్ని, రుచిని, మంచి టెక్స్చర్‌ను అందిస్తాయి. కానీ ఉల్లిపాయలు ఎక్కువైతే చికెన్ అసలు రుచి తగ్గిపోతుంది. అదే చాలా తక్కువగా ఉంటే మసాలాలు సరిగా కలవక కూర రుచిగా అనిపించదు. అందుకే ఉల్లిపాయల పరిమాణాన్ని సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. చికెన్ కూరలో ఉల్లిపాయలు చాలా మంచి ఆరోమాతో పాటు గ్రేవీకి చిక్కదనాన్ని, రుచిని, మంచి టెక్స్చర్‌ను అందిస్తాయి. కానీ ఉల్లిపాయలు ఎక్కువైతే చికెన్ అసలు రుచి తగ్గిపోతుంది. అదే చాలా తక్కువగా ఉంటే మసాలాలు సరిగా కలవక కూర రుచిగా అనిపించదు. అందుకే ఉల్లిపాయల పరిమాణాన్ని సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. ఒక కిలో చికెన్‌కు సుమారు నాలుగు మీడియం సైజ్ ఉల్లిపాయలు సరిపోతాయి. ఉల్లిపాయలను సన్నగా తరిగి లేదా మెత్తగా గ్రైండ్ చేసి వేస్తే గ్రేవీ రుచిగా ఉంటుంది. రెస్టారెంట్ స్టైల్ చికెన్ కూర చేయాలనుకుంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. ఉల్లిపాయలను నూనెలో బంగారు రంగు వచ్చే వరకు వేయించి, వాటిని చల్లారిన తర్వాత పేస్ట్‌గా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మసాలా దినుసులతో కలిపి వాడితే కూరకు ప్రత్యేకమైన రుచి వస్తుంది. చాలా హోటళ్లలో ఇదే పద్ధతిని అనుసరిస్తారు. దీనివల్ల గ్రేవీ మరింత చిక్కగా, రుచిగా తయారవుతుంది. కిలో చికెన్‌కు సుమారు నాలుగు మీడియం సైజ్ ఉల్లిపాయలు సరిపోతాయి. ఉల్లిపాయలను సన్నగా తరిగి లేదా మెత్తగా గ్రైండ్ చేసి వేస్తే గ్రేవీ రుచిగా ఉంటుంది. రెస్టారెంట్ స్టైల్ చికెన్ కూర చేయాలనుకుంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. ఉల్లిపాయలను నూనెలో బంగారు రంగు వచ్చే వరకు వేయించి, వాటిని చల్లారిన తర్వాత పేస్ట్‌గా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మసాలా దినుసులతో కలిపి వాడితే కూరకు ప్రత్యేకమైన రుచి వస్తుంది. చాలా హోటళ్లలో ఇదే పద్ధతిని అనుసరిస్తారు. దీనివల్ల గ్రేవీ మరింత చిక్కగా, రుచిగా తయారవుతుంది.

# రూ.50కే వస్తున్నాయని ఇలాంటి మామిడి పండ్లు తింటున్నారా?





మామిడి పండ్లు అంటే దాదాపు చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఈ ఎండా కాలంలోనే చాలా మంది కచ్చితంగా మామిడి పండ్లను రుచి చూసి ఉంటారు. అయితే మామిడి పండ్లు తినే వారు జాగ్రత్తగా ఉండాలి. మామిడిపండు అనేది భారతదేశ జాతీయ ఫలం. మన దేశంలో అనేక రకాల మామిడి పండ్లు లభిస్తాయి. ఈ మామిడిని భారత ద్వీపకల్పమంతట, దక్షిణ, తూర్పు, ఆసియా, దక్షిణాఫ్రికా, కరేబియాన్ వంటి దేశాలలోనూ వీటిని పండిస్తున్నారు. మామిడి పండ్లను తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి ఉంటుంది. అధిక యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉంటాయి. ఇందులో ఉండే అధిక పీచు పదార్థం కారణంగా జీర్ణక్రియను , మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. మార్కెట్ లో లభించే వివిధ రకాల మామిడి పండ్లను కొనేందుకు జనం ఆసక్తి చూస్తున్నారు. అయితే కొన్నిచోట్ల మార్కెట్లో లభించే మామిడి పండ్లను త్వరగా పండించడానికి కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలను వాడుతున్నారు. హెచ్చరిస్తున్నారు. క్యాల్షియం కార్బైడ్ అనేది ఎసిటిలిన్ వాయువును విడుదల చేస్తుంది. ఇందులో ఆర్సెనిక్ పాస్పరస్ వంటివి హానికరమైన సమ్మేళనాలు ఉంటాయి. ఈ పదార్థాలు శరీరంలోకి వెళ్తే మైకము, దాహం, తిమ్మిర్లు తరచుగా చికాకు, బలహీనత వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వరంగల్ లోని న్యూ లైఫ్ హాస్పిటల్ కు చెందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్ కుమార్ చెప్పారు. రసాయనాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఆయన వివరించారు. ఇప్పుడు సీజన్ కావడంతో అనేకచోట్ల మామిడి పండ్లు దర్శనమిస్తున్నాయి. అందుకే తక్కువ ధరకు లభిస్తున్నాయని వాటిని కొనుగోలు చేస్తే ప్రమాదంలో పడినట్లే. పండను కొనడానికి ముందు వాటి రంగు వాసన పరిశీలించాలి. రసాయనాలతో పండించిన పండ్లు ఏకరీతిగా పసుపు రంగులో కాకుండా అక్కడక్కడ పచ్చడి మచ్చలు కలిగి ఉంటాయి. పండ్లను తినేముందు గంటసేపు నీటిలో నానబెట్టి బాగా కడగడం ద్వారా వాటిపై ఉన్న రసాయనాల ప్రభావం కొంతవరకు కానీ కృతిమంగా పండించిన పండ్లు మాత్రం ఒకే రీతిలో పసుపు పచ్చగా ఉండి అతిగా మెరుస్తుంటాయి. ఈ పండ్లకు వాసన తక్కువగా ఉంటుంది. అదేవిధంగా రుచిలో తేడా ఉంటుంది. అందుకే మామిడి పండ్లను కొనేముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలి.



# మీ వంటగదిలోని ఈ వస్తువులకు ఎక్స్‌పైరీ డేట్ ఉండదు..

వంటింట్లో ఉండే కొన్ని ఆహార పదార్థాలకు ఎక్స్‌పైరీ డేట్ ఉండదని మీకు తెలుసా? తేనె, ఉప్పు, చక్కెర వంటి పదార్థాలు సరైన విధంగా నిల్వ చేస్తే సంవత్సరాల తరబడి సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం మనం మార్కెట్‌లో ఏ ఆహార పదార్థం కొనుగోలు చేసినా ముందుగా దాని ఎక్స్‌పైరీ డేట్ లేదా "బెస్ట్ బిఫోర్" తేదీని పరిశీలించడం అలవాటుగా మారింది. ఆరోగ్య పరిరక్షణ కోసం ఇది చాలా ముఖ్యమైన విషయం. ఎందుకంటే గడువు ముగిసిన ఆహారం ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. అయితే మన వంటగదిలో కొన్ని ఆహార పదార్థాలు మాత్రం సరైన పద్ధతిలో నిల్వ చేస్తే ఏళ్ల తరబడి చెడిపోకుండా ఉంటాయని మీకు తెలుసా? అలాంటి ఆశ్చర్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం. తేనె ప్రకృతిలో లభించే అద్భుతమైన పదార్థాల్లో ఒకటి. దీనికి ఎక్స్‌పైరీ డేట్ ఉండదని నిపుణులు చెబుతున్నారు. పురాతన ఈజిప్ట సమాధుల్లో వేల ఏళ్ల క్రితం నిల్వ చేసిన తేనె ఇప్పటికీ ఉపయోగించగలిగే స్థితిలో కనిపించిందని పరిశోధనలు వెల్లడించాయి. తేనెలో తేమ శాతం చాలా తక్కువగా ఉండటంతో పాటు సహజ చక్కెరలు, ఆమ్ల గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో బ్యాక్టీరియా పెరగడానికి అవకాశం ఉండదు. కొన్నిసార్లు తేనె గట్టిపడినా, గోరువెచ్చగా చేస్తే మళ్లీ ద్రవరూపంలోకి వస్తుంది. సరైన విధంగా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేస్తే తెల్ల బియ్యం చాలా కాలం వరకు సురక్షితంగా ఉంటుంది. తేమ, పురుగులు, కీటకాలు దూరంగా ఉంటే దాదాపు 10 సంవత్సరాల వరకు కూడా నిల్వ ఉంచవచ్చు. బ్రౌన్ రైస్‌లో సహజ నూనెలు ఉండటం వల్ల అది త్వరగా పాడవుతుంది. కానీ తెల్ల బియ్యం ప్రాసెసింగ్ సమయంలో ఆ నూనెలు తొలగిపోవడం వల్ల ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది.

# ఈ 6 ఆహారాలు వజ్రాల కన్నా ఖరీదైనవి. కోటీశ్వరులు కూడా కొనేందుకు భయపడతారు..





కొంతమంది తమకు నచ్చే ఆహారాలను తినేందుకు డబ్బుకి వెనకాడరు. అలాంటి వారి కోసం కొన్ని ఆహారాలున్నాయి. వాటి పెట్టే ధరతో ఊళ్లకు ఊళ్లు బతికేయొచ్చు. అంత ఖరీదైనవి. కొన్నింటి ధర కోట్లలో ఉంటుంది. న్యూస్18 హిందీ ప్రకారం అలాంటి 6 ఆహార పదార్థాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఆహారాల గురించి మాట్లాడుకుంటే.. కచ్చితంగా అవి సామాన్యులు తినేవి అస్సలు అవ్వవు. ఎక్కువగా బిలియనీర్లు మాత్రమే ఆస్వాదించగలిగే విలువైన వస్తువుల లిస్ట్ మన ముందుకు వస్తుంది. ఈ ఫొటోలో కనిపించేవి మట్సుటాకే మష్రూమ్‌లు. ప్రపంచంలోనే అరుదైనవి, ఖరీదైనవి. ఇవి జపాన్‌లోని అడవుల్లో సహజంగా పెరుగుతాయి. సరైన వాతావరణం, సరైన సమయంలో మాత్రమే ఇవి పెరుగుతాయి. లేదంటే ఇవి దొరకవు. ప్రస్తుతం ఒక్క కేజీ పుట్టగొడుగుల ధర భారీగా పెరిగి రూ.3 లక్షల దాకా చేరింది. ఇవి రుచికరమైనవి మాత్రమే కాకుండా, పోషకాలు నిండినవి కావడం వల్ల లగ్జరీ రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ ఎక్కువ. ఈ మష్రూమ్‌లను కొనడానికి కూడా ఎంతో ఓపిక, డబ్బు అవసరం. ఇలాంటి అపురూపమైన ఆహారం రుచి చూడాలంటే.. ఆస్తులు అమ్ముకోవాల్సిందేగా.! ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఆహారాల గురించి మాట్లాడుకుంటే.. కచ్చితంగా అవి సామాన్యులు తినేవి అస్సలు అవ్వవు. ఎక్కువగా బిలియనీర్లు మాత్రమే ఆస్వాదించగలిగే విలువైన వస్తువుల లిస్ట్ మన ముందుకు వస్తుంది. ఈ ఫొటోలో కనిపించేవి మట్సుటాకే మష్రూమ్‌లు. ప్రపంచంలోనే అరుదైనవి, ఖరీదైనవి. ఇవి జపాన్‌లోని అడవుల్లో సహజంగా పెరుగుతాయి. సరైన వాతావరణం, సరైన సమయంలో మాత్రమే ఇవి పెరుగుతాయి. లేదంటే ఇవి దొరకవు. ప్రస్తుతం ఒక్క కేజీ పుట్టగొడుగుల ధర భారీగా పెరిగి రూ.3 లక్షల దాకా చేరింది. ఇవి రుచికరమైనవి మాత్రమే కాకుండా, పోషకాలు నిండినవి కావడం వల్ల లగ్జరీ రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ ఎక్కువ. ఈ మష్రూమ్‌లను కొనడానికి కూడా ఎంతో ఓపిక, డబ్బు అవసరం. ఇలాంటి అపురూపమైన ఆహారం రుచి చూడాలంటే.. ఆస్తులు అమ్ముకోవాల్సిందేగా.! రెండవది ప్రపంచ ప్రసిద్ధి చెందిన వైట్ కావియర్. ఇది అరుదైన బెలుగా స్టర్జన్ చేపల నుంచి తీసిన గుడ్లతో తయారవుతుంది. లండన్‌లోని ప్రత్యేక స్టోర్లలో మాత్రమే లభించే ఈ కావియర్ (జన) ధర ప్రస్తుతం కేజీ రూ.30లక్షల దాకా ఉంది. ఎందుకంటే సప్లై తక్కువ, డిమాండ్ ఎక్కువ. దీని రుచి స్మూత్‌గా ఉంటుంది. లగ్జరీ డిన్నర్లలో హైలైట్‌గా వడ్డిస్తారు. బిలియనీర్లు తమ స్పెషల్ అవకాశాల్లో ఈ కావియర్‌ను ఆర్డర్ చేసి ఆనందిస్తారు. ఇది కేవలం ఆహారం కాదు, స్టేటస్ సింబల్. ప్రపంచంలో అత్యంత ఖరీదైన డిష్‌లలో ఒకటిగా గిన్నిస్ రికార్డుల్లో కూడా స్థానం సంపాదించింది. మూడోది ఇటలీలోని వైట్ అల్బా ట్రఫుల్. ఇదొరకం భూగర్భ పుట్టగొడుగు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఫుడ్‌లలో ఒకటి. ట్రఫుల్ హంటింగ్ చాలా కష్టమైన ప్రక్రియ, అరుదుగా పండుతుంది. ప్రత్యేక కుక్కల సహాయంతో మాత్రమే వెతకాలి. ప్రస్తుతం ఒక్క ట్రఫుల్ ధర భారీగా పెరిగి కోటి రూపాయలకి చేరుకుంది. హాంకాంగ్‌లో ఒక వ్యక్తి తన భార్య కోసం భారీ మొత్తంలో కొన్న సంఘటనలు ఉన్నాయి. దీని వాసన, రుచి అద్భుతం. ఇది పాస్తా, పిజ్జా, రిసోట్టో వంటి డిష్‌లపై తురిమి వాడతారు. ఇది వాటిని రాయల్‌గా మారుస్తుంది. బిలియనీర్లు మాత్రమే ఈ ధరను భరించగలరు. వాతావరణ మార్పుల వల్ల ట్రఫుల్ ఉత్పత్తి తగ్గడంతో ధర మరింత పెరిగింది. ఇది లగ్జరీ లైఫ్‌స్టైల్‌కు ప్రతీక. నాలుగవది ఇండోనేషియాలోని కోపి లువాక్ కాఫీ. ఇది ప్రపంచంలో అత్యంత ఖరీదైన కాఫీ. సివెట్ జంతువులు కాఫీ గింజల్ని తింటాయి. కానీ ఆ గింజలు అరగవు. అవి మలం ద్వారా బయటకు వస్తాయి. అలా వచ్చిన గింజలతో చేసిన కాఫీ అద్భుతంగా ఉంటుంది. ఆ గింజలను సేకరించి, ప్రాసెస్ చేసి, ఈ కాఫీని తయారుచేస్తారు. ఈ గింజల కిలో ధర ఇప్పుడు లక్షలు దాటింది. ఈ కాఫీ ఒక కప్పు ధర రూ.3వేల నుంచి రూ.10వేల దాకా ఉంటుంది. దీని రుచి చాక్లెట్, కారామెల్ లాంటి సువాసనలతో నిండి ఉంటుంది. సంపన్న టూరిస్టులు ఇండోనేషియా వచ్చి ఈ కాఫీని టేస్ట్ చేస్తారు. ఉత్పత్తి పరిమితం కావడం వల్ల ధరలు పెరిగాయి. బిలియనీర్లు తమ బ్రేక్‌ఫాస్ట్ లేదా స్పెషల్ మీటింగ్‌లలో ఈ కాఫీని సర్వ్ చేయడం సాధారణం. ఇది కేవలం డ్రింక్ కాదు, అపురూప అనుభవం. ఐదవది జపాన్‌లో పండించే డెన్సుకే వాటర్‌మెలన్ లేదా బ్లాక్ వాటర్‌మెలన్. ఇవి సంవత్సరానికి కేవలం కొన్ని డజన్లు మాత్రమే పండుతాయి. అది కూడా ప్రత్యేక ప్రదేశంలో మాత్రమే పండిస్తారు. ఒక్కో పుచ్చకాయ బరువు 5 నుంచి 7 కేజీలు ఉంటుంది. దాని ధర రూ.4లక్షల నుంచి రూ.5 లక్షల దాకా ఉంటుంది. మన ఇండియాలో రూ.100కే పుచ్చకాయ వస్తుంది. కానీ ఈ పుచ్చకాయను ప్రెస్టీజ్ కోసం కొంటారు. విపరీతమైన డిమాండ్ ఉంది. సప్లై చాలా తక్కువ. ఈ పుచ్చకాయలు అత్యంత స్వీట్, జ్యూసీగా ఉంటాయి. జపాన్‌లో వేలంలో భారీ మొత్తాలకు అమ్ముడవుతాయి. బిలియనీర్లు ఈ ఫ్రూట్‌ను గిఫ్ట్‌గా ఇవ్వడం లేదా స్పెషల్ ఈవెంట్స్‌లో వాడటం సాధారణం. ఇది వేసవి ఆనందానికి రాయల్ ఎంపిక. ఇది మూస్ పాలతో తయారుచేసే అరుదైన చీజ్. మూస్ అనేది ఒక జాతికి చెందిన మగ జింక. ఈ జున్ను మే నుంచి సెప్టెంబర్ వరకు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. ఏటా సుమారు 300 కేజీలు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ప్రస్తుతం ధర భారీగా పెరిగి కేజీ జున్ను రూ.90వేలకు చేరింది. దీని టెక్స్చర్, రుచి అద్భుతం, లగ్జరీ చీజ్ లవర్స్‌కు ఇది స్వర్గం. ఉత్పత్తి పరిమితం కావడం, స్పెషల్ కేర్ తీసుకోవటం వల్ల ఇది అత్యంత ఖరీదైన ఫుడ్‌లలో ఒకటిగా మారింది. బిలియనీర్లు తమ పార్టీలు లేదా ప్రైవేట్ డిన్నర్లలో ఈ చీజ్‌ను సర్వ్ చేసి అతిథులను అలరిస్తారు. ఇలాంటి అపురూప ఆహారాలు ధనవంతుల జీవితాన్ని మరింత ఆకర్షణీయం చేస్తాయి.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com